# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telangana@gmail.com www.news9-india.com

## ఉమ్మడి వరంగల్

పేజీలు: 7 బుధవారం 5 నవంబర్ 2025


## జైనూర్లో బస్సు స్టాండ్‌లేక ఇబ్బందులు ప్రయాణికుల ఆవేదన





**జైనూర్, నవంబర్ 4 న్యూస్ 9**

జైనూర్ మండల కేంద్రంలో బస్సు స్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ వందలాదిమంది మహిళలు, విద్యార్థులు, వృద్ధులు వివిధ ప్రాంతాలకు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నా సరైన బస్సు నిలయం లేకపోవడంతో రోడ్డు పక్కనే నిలబడి బస్సులు ఎక్కాల్సి వస్తోంది.వర్షం పడితే తడిసి ముద్దవుతుండగా ఎండకాలంలో మండే వేడిలో నిలబడడం ప్రయాణికులకు మహా పరీక్షగా మారింది. షాప్‌ల ముందు, చెట్ల నీడల్లో తాత్కాలికంగా నిలబడి బస్సు కోసం వేచిచూడాల్సిన దుస్థితి నెలకొంది.

"ఎన్ని ప్రభుత్వాలు వచ్చాయి వెళ్లాయి, కానీ బస్సు స్టాండ్ మాత్రం రాలేదు"

స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తూ "ఇప్పటివరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా కానీ మా జైనూర్‌కు ఒక్క బస్సు స్టాండ్ కూడా ఏర్పాటు కాలేదు. కనీసం బస్సు షెడ్డు పెట్టినా ప్రయాణికులకు ఉపశమనం కలుగుతుంది" అని పేర్కొన్నారు.గ్రామస్థులు పలువురు ఈ సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు.

శాశ్వత బస్సు స్టాండ్ ఏర్పాటు చేయండి ప్రజల విజ్ఞప్తి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చేందుకు జైనూర్‌లో శాశ్వత బస్సు స్టాండ్ లేదా కనీసం బస్సు షెల్టర్‌ను ఏర్పాటు చేయాలని స్థానికులు ప్రభుత్వాన్ని, ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం

### ఎర్రగడ్డలో ఇంటింటి ప్రచారం

**న్యూస్ 9, నవంబర్4, ఆందోల్ ప్రతినిధి**





జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నికల్లో %దీ=ూ% అభ్యర్థి మాగంటి సునీత ను గెలిపించాలని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆదేశాల మేరకు ఎర్రగడ్డ లో ఇంటింటి ప్రచారాన్ని ఆందోల్ నియోజకవర్గం ముఖ్య నాయకులతో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప.నాయికోటి భాస్కర్. %మీు% సలీం. కమ్మరి సిద్దయ్య కోండి మహేందర్.విఠల్.తదితరులుతో కలిసి ప్రచారాన్ని చేయడం జరిగింది ప్రభుత్వం ఎన్నికల కు ముందు ఇచ్చిన హామీలను రెండు సంవత్సరాలు అవుతున్న అమలు చేయకుండ రేవంత రెడ్డి జూబ్లీహిల్స్ లో ప్రచారం చేయడం సిగ్గుచేటు ఇక్కడి ప్రజలు తప్పకుండా %దీ=ూ% పార్టీనీ అధిక మెజార్టీ తో గెలిపిస్తారు అని భక్తుల వీరప్ప ఆశాభావ వ్యక్తం చేశారు.

## ఆసిఫాబాద్-ఉట్నూర్ రహదారి దెబ్బతింది.. ప్రయాణం మహా యాతన



**ఆసిఫాబాద్ న్యూస్ 9**

ఆసిఫాబాద్ నుంచి ఉట్నూర్ వరకు రహదారి పూర్తిగా గుంతలమయం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ ఉద్యోగులు, విద్యార్థులు, రోగులు ఈ మార్గంలో ప్రయాణం చేస్తుండగా, రోడ్డుపై గుంతలు, దుమ్ము, పాడైపోయిన మట్టిబండలు ప్రయాణాన్ని మహా సవాలుగా మారుస్తున్నాయి.

రహదారి కాదు.. రాక్షస గుంతల మార్గం – స్థానికుల ఆవేదన

స్థానికులు ఆగ్రహంతో మాట్లాడుతూ "ఏ ప్రభుత్వం వచ్చినా, ఎన్ని నాయకులు మారినా ఈ రోడ్డు మాత్రం ఇలా నేలమట్టం అయి ఉంది. వర్షకాలంలో జారిపడే ప్రమాదం ఎండకాలంలో దుమ్ము మాఫీ లేదు. రహదారి కాదు ఇది, రోడ్డుమీద గుంతల ప్రయాణం" అని వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలకు ముప్పు

ఎక్కడ చూసినా గుంతలే వాహనదారులు కష్టాల్లో అంబులెన్స్ ప్రయాణానికి కూడా ఇబ్బందులు

పలుసార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి స్పందన లేనే లేదు

" తక్షణమే కొత్త రహదారి నిర్మించాలి" – ప్రజల డిమాండ్

ఆసిఫాబాద్ నుంచి ఉట్నూర్ వరకు కొత్త రహదారి నిర్మాణం చేసి, ప్రయాణికుల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు..

ఉట్నూర్ నుండి ఆసిఫాబాద్ వరకు రహదారిపై తీవ్ర సమస్యలు ఉన్నాయి. ఈ మార్గంలో గుంతలతో రహదారి పూర్తిగా దెబ్బతీనింది, వాహనదారులు మరియు స్థానిక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పరిస్థితి చాలా దుర్వినియోగానికి గురయింది. ప్రతి నిత్యం ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ఈ దారిలో వెళ్ళాల్సి రావడంతో వారు ప్రమాదాలకు మరియు ఆటంకాలకు గురి అవుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రహదారి మరమ్మత్తు చేసి ప్రజలకు ఇబ్బందులు తింగించకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

"ఇక మాకు మాటలు కాదు చర్యలు కావాలి" అని స్పష్టం చేస్తున్నారు.



# నెక్కొండ గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం మండల కమిటీ ఎన్నిక

### - అధ్యక్ష కార్యదర్శులుగా కోరే యాదగిరి, బోల్ల భూపాల్

### - జీఎంపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్





**వరంగల్ జిల్లా బ్యూరో(నవంబర్4) న్యూస్ 9**

నెక్కొండ మండల గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం మండల కమిటీ మంగళవారం రోజున జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ప్రకటించారు.

వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలోని గెస్ట్ హౌస్ ఆవరణలో మండలంలోని పలు గ్రామాల నుంచి గొల్ల కురుమలు సమావేశమై గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం నూతన మండలం ఎన్నుకున్నారు, జిల్లా కార్యదర్శి ఈ ఎన్నికను బలపరిచి ప్రకటించారు.

మండల కమిటీ గౌరవ సలదారులు దవనబోయిన వీరభద్రం, గౌరవ అధ్యక్షులు బొమ్మనబోయిన రమేష్, మండల అధ్యక్షులు కోరే యాదగిరి, ఉపాధ్యక్షులు దొంగల వేణు, ప్రధాన కార్యదర్శి బోళ్ల భూపాల్, సహాయ కార్యదర్శిలు కాశ పోయిన కుమార్, కన్నబోయిన వెంకన్న, కోశాధికారి కోల వెంకన్న, సోషల్ మీడియా కన్వీనర్ దయ్యాల వెంకన్న, కమిటీ సభ్యులుగా బొడ్డు రవి, బోళ్ల రమేష్, ఒర్రె ఆడిత్, బోళ్ల శివకుమార్, జక్కుల రాజు, సలహాదారులు గడ్డాల సతీష్, బోడగొండ కుమారస్వామి,21 మందితో కమిటీ ఎన్నుకున్నారు.

# మడేలయ్య స్వామి గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం: పరుపాటి



**న్యూస్ 9 రాయపర్తి నవంబర్ 4**

మండలంలోని మైలారం గ్రామంలో రజక కులస్తుల ఆరాధ్య దైవం, కుల దైవం మడేలయ్య గుడికి టైల్స్ వేయడానికి ఆర్థిక సహాయం కావాలని రజక సంఘ నాయకులు కోరగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి తక్షణమే స్పందించి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాక నారాయణ, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల రంగారెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, నరేష్ నాయుడు, కోలా సంపత్, సంకినేని ఎల్ల స్వామి, సురేందర్ రెడ్డి, రజక సంఘం నాయకులు గూడెల్లి వెంకటయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ఉద్యమ నాయకుడు కనక ప్రభాకర్‌కు సంక్షేమ పరిషత్ కండువా ఆహ్వానం

**జైనూర్, నవంబర్ న్యూస్ 9**

జిల్లా ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆదివాసీ ఉద్యమ నాయకుడు కనక ప్రభాకర్‌ను సంఘంలో చేరదీసి సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆదివాసీ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు అధ్యక్షత వహించారు.

జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కనక ప్రభాకర్ గారు గత 30 సంవత్సరాలుగా తుడుం దెబ్బ సంఘంలో కీలక హోదాలలో పనిచేసి, నాలుగు రోజుల క్రితం రాజీనామా చేశారు. ఆదివాసీ సమాజానికి ఆయన సేవలు అవసరమని భావించి, మా ఆదివాసీ సంక్షేమ పరిషత్‌లోకి ఆహ్వానించాం. సంఘం తరపున కండువా కప్పి సన్మానించాం. భవిష్యత్తులో ఆయనకు సంఘంలో గౌరవప్రదమైన స్థానం కల్పిస్తాం" అన్నారు.

**సంఘటనా వేదికపై నేతల సందేశం:**

**ఆదివాసీ సమస్యల పరిష్కారానికి ఐక్యత అవసరం**

అనుభవజ్ఞులైన నాయకులు సంఘ బలం కనక ప్రభాకర్ చేరికతో పరిషత్‌కి మరింత బలమన్న భావన కార్యక్రమంలో పాల్గొన్న వారు



ఆదివాసీ ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్సం నీలకంఠ జిల్లా గౌరవ అధ్యక్షుడు మెస్రం శేకు ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు సెడ్మకి భగవాంత్రావు డివిజన్ అధ్యక్షులు గెడం గణపతి, కుద్మేత మాధవ్ మండల అధ్యక్షుడు పంద్రం జైవంత్రావు, ఆడ ఆనందరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని యం ఆర్ ఓకి వినతి పత్రం అందజేసిన బిఎస్పీ నాయకులు



**వరంగల్ జిల్లాబ్యూరో( నవంబర్ 4 ) న్యూస్ 9**

42% బీసీ రిజర్వేషన్ల సాధన సమితి నాయకులు జస్టిస్ వి.ఈశ్వరయ్య , టీ.చిరంజీవులు ఐఏఎస్ రిటైర్డ్ , బీసీ ఎస్సీ ఎస్టీ- జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ,బి. బాలరాజు గౌడ్ పిలుపుమేరకు చెన్నారావు పేట మండల తహసీల్దార్ కి 42 శాతం బీసీ రిజర్వేషన్ల ను విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు చేయుటకు బిల్లును 9త్ షెడ్యూల్లో వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో చేర్చాలని కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విజ్ఞాపన పత్రాన్ని 42% బిసి రిజర్వేషన్ల సాధన సమితి, బీసీ ఎస్సీ ఎస్టీ- జేఏసీ, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం మరియు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ - జేఏసీ రజక సంఘం నాయకులు , ఉప్పుల బిక్షపతి, మర్రి రమేష్, మంతెన బాబు, చెరిపెల్లి అఖిల్, మిట్టపల్లి రవళి, బీసీ ఎస్సీ ఎస్టీ- జేఏసీ చెన్నారావుపేట మండల కోఆర్డినేటర్ అలువాల శ్రీనివాస్, తదితరులు ల్గొన్నారు.

# కాటన్ కాపస్ పై వ్యవసాయ రైతులకు అవగాహన కల్పించాలి

### అధికారులను అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాహుల్ రాజ్

**న్యూస్ 9, నవంబర్4, ఆందోల్ ప్రతినిధి**

కాటన్ కాపాస్ అప్ పై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం టెక్మాల్ రైతు వేదికలో శంకరంపేట్ -అ డివిజన్ పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులకు కాటన్ కాపాస్ అప్ గురించి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకరంపేట్ -అ డివిజన్ పరిధిలో మొత్తం 21193 మంది రైతులు 34903 ఎకరాలలో ప్రత్తి పంట సాగుచేసారాని ప్రతి గ్రామంలో రైతులకి వ్యవసాయ అధికారులు కాటన్ కపాస్ అప్ గురించి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని రైతులు ఎవరు కూడా దళారులకి అమ్మి మోసపోకుండా ఈ కపాస్ అప్ లో అందరు స్లాట్ బుక్ చేసుకొని జీన్నింగ్ మిల్‌కు తీస్కొని వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.పత్తి కొనుగోలు కేంద్రాలను మానిటరింగ్ చేసేందుకు. ఏ ఎం సి లా వారీగా లోకల్ కమిటీ లను నియమించి..ఎప్పటికప్పుడు రైతులు మద్దతు ధర పొందెల కృషి చేయాలన్నారు అదేవిధంగా లీగల్ మెట్రాలాజి అధికారులు తేమ కొలిచే యంత్రాలను పరిశీలించాలన్నారు.సీసీఐ అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా జీన్నింగ్ మిల్లు యాజమాన్యం తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు ఏ చిన్న ప్రమాదం జరగ





కుండా అగ్ని మాపాక శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.

అనంతరం కలెక్టర్ జాతీయ ఆహార భద్రత పథకం కింద జొన్న విత్తనాలని 100% రాయితీ పై రైతులకి అందించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార, ఇంచార్జి రాంప్రసాద్ ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు

# 11వ జోనల్ లెవెల్ క్రీడోత్సవాలకు సర్వం సిద్ధం... ప్రిన్సిపల్ సరిత

**న్యూస్ 9 రాయపర్తి నవంబర్ 4**



మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నవంబర్ 6 నుండి నవంబర్ 8 వరకు జరగబోయే 11వ జోనల్ లెవెల్ క్రీడోత్సవాలకు కావలసిన ఏర్పాట్లన్నీ సర్వం సిద్ధం అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సరిత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపాల్ సరిత మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలకు 14 పాఠశాలల నుండి 1190 విద్యార్థినిలు ఈ క్రీడోత్సవాలలో పాల్గొంటారని, క్రీడా పోటీలకు ఆవరణంతో పాటు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసమని అన్నారు. క్రీడాప్రాంగాన్ని జెడ్ ఓ విద్యా రాణి, డి సి ఓ అపర్ణ, కళాశాల పిడి, పిటీలు పర్యవేక్షించారు.

న్యూస్ 9
తెలుగు దినపత్రిక
ఉమ్మ.డి వరంగల్

బుధవారం 5 నవంబర్ 2025

# చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ అమలు

**- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**- 6 నాటికి మండల, గ్రామ కమిటీలను నియమించాలి**

**- చేప పిల్లల పంపిణీపై సమీక్షీణించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం జిల్లా కలెక్టరేట్ న్యూస్ 9 (నవంబర్: 4)**

నీటి వనరుల్లో చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం చేప పిల్లల పంపిణీపై మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఇంచార్జ్ కలెక్టర్, సంబంధిత మండల అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీకి సంబంధిం చి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శ కాలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో చేప పిల్లల పంపిణీ విడుదల పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. కాలు ష్యం అధికంగా ఉన్న నీటి వనరులలో, వరద అధికంగా వస్తూ ఓవర్ ఫ్లో అవుతున్న నీటి వనరులలో చేప పిల్లలను వెంటనే విడుదల చేయ వద్దని అన్నారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో వేసే చేప పిల్లల పంపిణీ వివ రాలు టీ-మత్స్య యాప్ లో నమోదు చేయాలని అన్నారు. నీటి వనరుల్లో నిర్దిష్ట సంఖ్య, సైజ్ లో చేప పిల్లలు విడుదల చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. 35 -40 ఎం.ఎం. చేప పిల్లల ప్యాకేట్స్ మండలానికి వస్తాయని, వాటిని ర్యాండెంగా క్రాస్ చెక్ చేసి నిర్దిష్ట సంఖ్యలో చేప పిల్లలు ఉన్నాయా లేదా ధృవీకరించుకోవాలని అన్నారు. ప్యాకెట్ లో ఆక్సిజన్ సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. నీటి వనరుల్లో చేపలు విడుదల చేసే సమయంలో కమిటీ సభ్యులు, మత్స్యకారులు అం దుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, వ్యవసాయ శాఖ ఏడిఏలు, నీటి పారుదల శాఖ అధికారులు, ఎంపీడీఓ లు, మత్స్య శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దు

- **అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
- **గురువారం నాడు మార్కెట్ యార్డుకు పత్తి తీసుకొని రావద్దు**
- **ఖమ్మం జిల్లాలో 242 మంది రైతుల నుంచి 478 మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు**
- **పత్తి కొనుగోలుపై మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిన్నింగ్ మిల్ యాజమాన్యం, సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం జిల్లా కలెక్టరేట్ న్యూస్ 9( నవంబర్ :4)**

నవంబర్ 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ లో మంగళవారం పత్తి కొనుగోలు పై మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిన్నింగ్ మిల్ యాజమాన్యం, సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 242 మంది రైతుల నుంచి 478 మెట్రిక్ టన్నుల పత్తి ఇప్పటి వరకు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. నాణ్యమైన పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం నవంబర్ 6వ తేదీన బంద్ పాటిస్తున్న నేపథ్యంలో రైతులు యాప్ లో నవంబర్ 6వ తేదీన పత్తి అమ్మకం కోసం సిసిఐ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని, అదే విధంగా ఖమ్మం, ఏన్కూరు మార్కెట్ యార్డులకు పత్తి తీసుకొని రావద్దని రైతులను కోరారు.

ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహరావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బి. గంగారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ లు, కాటన్ అసోసియేషన్ ప్రతినిధులు, సీసీఐ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ ఏడిఏ వాసవి రాణి, ఆరెంపుల జి.ఆర్.ఆర్. కాటన్ ఇండస్ట్రీస్ గోడవర్తి శ్రీనివాస్, తిరుమలాయ పాలెం శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ మిల్ కృష్ణమూర్తి, తల్లాడ స్టేబుల్ రిచ్ కాటన్ ఇండస్ట్రీస్ దర్గయ్య, మధిర మంజిత్ కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ రాందేవ్ శర్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుని పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్**






**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 04(న్యూస్%-9)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా "స్వచ్ఛత కాంపైన్ 5.0" లో భాగంగా పాఠశాల ఆవరణలో చేపట్టిన పనుల గురించి ఉపాధ్యాయులను అడిగి, ఏ పనులు కూడా కనిపించకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి కార్యక్రమాన్ని ఉపాధ్యాయుల సమన్వయంతో పూర్తిగా అమలు చేసినప్పుడే పాఠశాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. "ఈ క్రమంలో ప్రధానోపాధ్యాయుని పాత్ర అత్యంత కీలకమైనది" అని కలెక్టర్ పేర్కొన్నారు. తరువాత పాఠశాల టాయిలెట్లను పరిశీలించిన కలెక్టర్, కొన్ని టాయిలెట్లు తాళం వేసి ఉంచడాన్ని చూసి అసహనం వ్యక్తం చేశారు. టాయిలెట్లలోని చిన్న రిపేర్ పనులను పాఠశాల మేనేజ్మెంట్ గ్రాంట్ ద్వారా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. త్రాగునీటి సౌకర్యం తగిన విధంగా లేకపోవడంతో, వెంటనే కొత్త బోర్ వేయించేందుకు ప్రతిపాధనలు సమర్పించాలని విద్యాశాఖాధికారి మరియు గ్రామీణ నీటి సరఫరా ఈ ఈ లకు సూచించారు. పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ పాఠశాల కావడంతో, ఆటస్థలం నిధులతో అన్ని ఆటలకు అవసరమైన కోర్టులను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా, పాఠశాల ప్రాంగణం బయట ఉన్న భవిత కేంద్రం నిర్మాణాన్ని పరిశీలించి, అది చాలా లోతులో ఉండడం వల్ల వర్షపు నీరు నిలిచే అవకాశం ఉందని, సరైన ఎత్తు పెంచాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యూస్-9 తెలుగు దినపత్రిక ఉమ్మ.డి వరంగల్



# నరకానికి దారులైన రహదారులు... నిత్యం మృత్యుఘోష!

### బాధ్యులు ఎవరు? ఈ రక్తపాతానికి ముగింపు లేదా..?








**తాండూరు న్యూస్ 9:**
వరుస రోడ్డు ప్రమాదాలు ప్రజలను భయాందోళనలోకి నెట్టుంది. నిన్న ఓ కుటుంబ%శీ%, నేడు మరి కొన్ని కుటుంబాలు ఇలా.... రోడ్లు నిత్యం రక్తంతో తడిసి, అనేక జీవితాలను కబళిస్తున్నాయి. ప్రమాద వార్త వినగానే, ఆ తల్లిదండ్రుల, బిడ్డల ఆర్తనాదాలు కళ్ల ముందు మెదులుతున్నాయి. ముంచుకొస్తున్న మృత్యువు...అసలుఈ మారణహెూమానికి బాధ్యులు ఎవరు?

గుంతలమయమైన రోడ్లు: పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిన రహదారులు, ఎక్కడా రోడ్డుందో, ఎక్కడా గుంత ఉందో తెలియని పరిస్థితి. రోడ్డు వేయడంలో విఫలమైన ప్రభుత్వాన్ని, పట్టించుకోని రాజకీయ నాయకులను ప్రశ్నించకుండా ఎలా ఉండగలం? పన్నులు కట్టే ప్రజలకు కనీస భద్రత కల్పించలేని ఈ పాలన ఎవరి కోసం?

చీకట్లో రహదారులు: ఎక్కడా వీధి దీపం లేదు. రాత్రి వేళల్లో రహదారులు అడుగు తీసి అడుగు వేయలేని నరక కూపాలుగా మారుతున్నాయి. నిధులు ఏమవుతున్నాయి? రోడ్ల నిర్వహణ అనేది ఎన్నికల వాగ్దానాలకే పరిమితమా?

**డ్రైవర్ల నిర్లక్ష్యం %ు% అతి వేగం:**

మద్యం మత్తులో, అతి వేగంతో, నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడుపుతున్న డ్రైవర్ల బాధ్యతారాహిత్యం ఎంతవరకు క్షమించదగినది? కఠిన చట్టాలు ఉన్నా, అమలు చేయడంలో అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు? ఘోర రోడ్డు ప్రమాదాల్లో మరణాలకు అతి వేగమే ప్రధాన కారణమని గణాంకాలు ఘోషిస్తున్నాయి. రహదారులు నరకానికి దారులుగా మారాయి. ప్రతి కుటుంబం తమ ప్రియమైనవారు సురక్షితంగా ఇంటికి తిరిగి వస్తారా లేదా అని భయపడుతూ జీవిస్తోంది. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు భారీ నష్టం వాటిల్లుతున్నా, ఈ మరణాలకు బాధ్యులుగా ఎవరూ ముందుకు రాకపోవడం దారుణం. ప్రజలారా, ఆలోచించండి! ఈ మృత్యు ఘోష ఎన్నాళ్లు? మనం నిత్యం రోడ్లపై ప్రాణాలు పణంగా పెడుతూనే ఉండాలా?

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించే దిశగా..!

### మధురానగర్ కాలనీలోని 130 నుండి 140 బూత్ లలో ఇంటింటి ప్రచారం చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పర్వతగిరి , నవంబర్ 4 ( న్యూస్ - 9 ) :**
మధురానగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి,స్థానిక నాయకులకు ,కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన అనంతరంమధురానగర్ కాలనీలోని “130 నుండి 140 బూత్ లలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో చేస్తూ గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ ప్రచార కార్యక్రమంలో దూసుకువెళ్తున్నారు. మధుర నగర్ డివిజన్ పరిధిలో మహిళలు, మేధావులు , విద్యార్థులు , ఆటో కార్మికులు, అందరూ మరల కేసీఆర్ ముఖ్యమంత్రి గా రావాలని మా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత - గోపీనాథ్ కు ఓటు వేసి గెలిపిస్తామని ఓటర్లు తెలుపుతున్నారు. మాగంటి సునీత - గోపీనాథ్ గెలుపు తధ్యమన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక మధురానగర్ నాయకులు %ు% పాలకుర్తి , వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ చింతల యాదగిరి , హసన్ పర్తి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజని కుమార్, పాలకుర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.




# కార్తీకమాసంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు .. భక్తుల సందోహం

**భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ టౌన్ ( న్యూస్-9)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని కేటీపీఎస్ సి కాలనీ గేటు వద్ద గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి దీపాలు వెలిగించారు. స్వామివారిని అర్చకులు వివిధ రకాల పూలమాలతో అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ పూజా కార్యక్రమంలో అర్చకులు భార్గవ ఆచార్యులు, వినయ్ చార్యులు, కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# రాజీయే రాజమార్గం - ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి: టూ టౌన్ సీఐ ప్రతాప్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 04(న్యూస్-9)**




ఈ నెల 15వ తేదీ వరకు కొనసాగనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను కక్షిదారులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని టూ టౌన్ సీఐ ప్రతాప్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “రాజీకి అనుకూలమైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబపరమైన సమస్యలు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చు,” అని తెలిపారు. “రాజీయే రాజమార్గం. చిన్న చిన్న కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవద్దు. న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం లభిస్తుంది,” అని సీఐ ప్రతాప్ తెలిపారు.

# నాయి బ్రాహ్మణ సంఘం మండల కమిటీ ఎన్నిక



**న్యూస్ 9, నవంబర్ 04,తరిగొప్పుల :**
నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వెలి రఘుపతి, కోశాధికారి కొత్తపల్లి ప్రశాంత్ పర్యవేక్షణ లో మంగళవారం నాయిబ్రాహ్మణ సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుని గా నడిగోటు వెంకటస్వామి, ప్రాధనకార్యదర్శి గా నడిగోటు వెంకటేష్, ఉపాధ్యక్షుడు గా గజ్వెల్లి సదానందం, సహాయ కార్యదర్శి గా నడిగోటు కనుకయ్య, కోశాధికారి గా నడిగోటు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షునిగ కొమురల్లి రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గా ఎన్నుకోబడ్డ వెంకట స్వామి మాట్లాడుతూ తనపై నమ్మకం తో అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాధాలు తెలియచేస్తూ నాయిబ్రాహ్మణ లకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడిన అండగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ లు నడిగోటు వెంకటనారాయణ,, నడిగోటు కుమార్, రాచకొండ రామకృష్ణ,గాజ్వెల్లిరాజు,నడిగోటుమల్లికార్జున్‌లు పాల్గొన్నారు.

# అధ్వాన రోడ్లపై ఆందోళన..!

## - భగ్గుమన్న తాండూరు ప్రజాగ్రహం

## - మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి యువకుల సెగ!



**తాండూరు న్యూస్ 9:**

తాండూరు పట్టణ ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. దారుణంగా తయారైన రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తూ, తాండూరు డెవలప్మెంట్ ఫోరమ్ ఆధ్వర్యంలో పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.విలియం మూన్ చౌరస్తా వద్ద జరిగిన ఈ ఆందోళనలో ప్రజలు, యువకులు పాల్గొన్నారు. ఈ నిరసన కేవలం గుంతలమయమైన రోడ్లపైనే కాదు, ప్రభుత్వాల తీవ్ర నిర్లక్ష్యం వల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల కూడా తమ ఆవేదనను వ్యక్తం చేసింది. ఇటీవలే చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులు ప్లకార్డులు పట్టుకుని ఆందోళనలో పాల్గొనడం గుండెల్ని పిండేసింది. "ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే పేద ప్రజల అమాయక ప్రాణాలు రోడ్డు ప్రమాదాల్లో గాల్లో కలు



స్తున్నాయి. ఈ రక్తపాతం ఎవరికి కావాలి?" అంటూ ఆందోళనకారులు ఘాటుగా నినాదాలు చేశారు. జోరుగా వర్షం కురుస్తున్నా ప్రజలు తమ నిరసనను ఏమాత్రం ఆపకుండా కొనసాగించారు. ఇది తాండూరు రోడ్ల దుస్థితి పట్ల వారిలో పేరుకుపోయిన తీవ్ర అసంతృప్తికి నిదర్శనం.

**మాజీ ఎమ్మెల్యేకు చుక్కెదురు యువత ఆగ్రహం!..**

ఈ ఆందోళనకు మద్దతు తెలిపేందుకు మాజీ తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కూడా సంఘటనా స్థలానికి వచ్చారు. అయితే, ఆయన రాక యువతలో మరింత ఆగ్రహాన్ని పెంచింది.ఎమ్మెల్యేగా ఉండి తాండూరుకు ఏం చేశారు? ఇన్నేళ్ల మీ పాలనలో పట్టణ రోడ్ల దుస్థితి ఎందుకు మారలేదు?" అంటూ పట్టణ యువకులు మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నల వర్షంతో ఉక్కిరిబిక్కిరి చేశారు. ప్రజల సమస్యలు తీవ్ర రూపం దాల్చాక ఇప్పుడు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారంటూ యువకులు మండి పడ్డారు. ప్రజాప్రతినిధులుగా రోడ్లను బాగుచేయాల్సిన బాధ్యతను విస్మరించినందుకు వారు తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు.తాండూరు పట్టణంలోని అధ్వానపు రోడ్లు కేవలం రవాణా సమస్యను మాత్రమే కాదు, ప్రాణాలను హరిస్తున్న నరకపు గుంతలుగా మారాయని ఈ ఆందోళన నిరూపించింది. అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులపై ప్రజలు తమ నిరసనను నేరుగా, ధైర్యంగా వ్యక్తం చేయడం తాండూరు రాజకీయాలపై తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

# చేవెళ్ల రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన పైలెట్ రోహిత్ రెడ్డి - రహదారి భద్రతపై కీలక విజ్ఞప్తి



**తాండూరు న్యూస్ 9:**

చేవెళ్ల ప్రాంతంలో సోమవారం చోటుచేసుకున్న భయానక రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలను తాండూరు ఎమ్మెల్యే, పైలెట్ రోహిత్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ దుర్ఘటనతో తీవ్ర విషాదంలో మునిగిన కుటుంబ సభ్యులను కలుసుకుని, వారికి ధైర్యం చెప్పి, ఓదార్పుని అందించారు.మృతుల కుటుంబాలు నివసించే ప్రాంతాలకు చేరుకున్న రోహిత్ రెడ్డి వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు తమ ఆవేదనను వ్యక్తం చేయగా, వారి దుఃఖాన్ని పంచుకుంటూ, వారికి సాంత్వన పలికారు. ఈ కష్ట సమయంలో తాను, ప్రభుత్వం వారికి అండగా ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు.

ఈ పరామర్శ అనంతరం రోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆ కుటుంబాల బాధ చూసి తన మనసు కలచి వేసిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాణాలు కోల్పోయిన వారికి ఆత్మశాంతి చేకూరాలని, అలాగే వారి కుటుంబాలకు ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం ఇవ్వాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని తెలిపారు.

**ప్రభుత్వానికి కీలక విజ్ఞప్తి**

భవిష్యత్తులో ఇలాంటి ప్రాణాంతక ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వం తగిన రహదారి భద్రతా చర్యలు వెంటనే తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ముఖ్యంగా, ప్రమాదాలకు నిలయంగా మారుతున్న ఈ ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.మొత్తం మీద, రోడ్డు ప్రమాద ఘటన బాధితులను ఓదార్చడంతో పాటు, భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా నివారించడానికి రోడ్ల మరమ్మత్తులు, విస్తరణ చేపట్టాలని రోహిత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నాపరతి లారీల నిర్లక్ష్యం...!

## 'మృత్యుశకటాలు' పట్టణ వీధుల్లో...

## అధికారుల కళ్ళు మూత!

**తాండూరు న్యూస్ 9:**

పట్టణం లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య, నిబంధనలను బేఖాతరు చేస్తూ పట్టణ వీధుల్లో యథేచ్ఛగా తిరుగుతున్న నాపరతి లోడ్ లారీల కారణంగా ప్రజల ప్రాణాలకు పెను ముప్పు ఏర్పడింది. కళ్లెదుటే ప్రమాదం పొంచి ఉన్నా, అధికారులు, గనుల కాంట్రాక్టర్లు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం, నిస్సత్తువ తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

ఈ భారీ లోడ్ లారీలు రోడ్లపైకి రాకూడదని లేదా రాత్రి వేళల్లో, నిర్దిష్ట సమయాల్లో మాత్రమే పూర్తి భద్రతా ఏర్పాట్లతో తిరగాలని పోలీసులు తరచూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కానీ,ఆ హెచ్చరికలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయని స్పష్టమవుతోంది. పగటిపూట, జన సమ్మర్ధం అధికంగా ఉండే ట్రాఫిక్‌లో ఈ లారీలు తిరుగుతున్నాయంటే, చట్టాలను అమలు చేసే యంత్రాంగం ఉందా? అనే ప్రశ్న ఉదయిస్తోంది. ఈ ఉల్లంఘన వెనుక నాపరాతి గనుల సభ్యుల అడ్డగోలు ధైర్యం, అధికారుల కళ్ళు మూసుకునే వైఖరి స్పష్టంగా కనిపిస్తోంది.

నాపరతి బండలను భారీ పరిమాణంలో, అస్తవ్యస్తంగా లోడ్ చేశారు.

అతి ముఖ్యంగా, ఈ లోడ్‌ను భద్రపరచడానికి, బండలు జారిపోకుండా నిరోధించడానికి టార్పాలిన్ కప్పలేదు. అనుమతించిన బరువు కంటే ఎన్నో రెట్లు అధికంగా బండలను ఎక్కించారనే అనుమానం స్పష్టంగా కనిపిస్తోంది.ఈ విధంగా రోడ్లపై వెళ్తున్నప్పుడు లారీ అకస్మాత్తుగా బ్రేక్ వేసినా, చిన్న గుంతలో పడ్డా, పైన ఉన్న నాపరతి బండలు ఎప్పుడైనా కింద పడిపోవచ్చు. ఆ బండల కింద పడి ద్విచక్ర వాహనదారులు, పక్క నుంచి వెళ్లే వాహనాలు, పాదచారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం అంచున ఉన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య దేశంలో ఏ స్థాయిలో ఉందో తెలిసినా, ఈ 'మృత్యు శకటాలు' పట్టణ వీధుల్లో తిరగడం అధికారుల ఘోరమైన నిర్లక్ష్యం కిందకే వస్తుంది.పరిస్థితి ఇంత తీవ్రంగా ఉన్నప్పటికీ, ఏ ఒక్క విభాగం కూడా తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం లేదు. నాపరతి క్వారీల నుంచి రవాణా జరిగే విధానం, లోడింగ్ ప్రమాణాలపై నిరంతర తనిఖీ చేయాల్సిన మైనింగ్ అధికారులు





ఎక్కడికి వెళ్లారు? కేవలం ప్రభుత్వ ఖజానా నింపడం వరకే వారి పని పరిమితమా? ప్రజల భద్రతకు బాధ్యత లేదా?

ఈ లారీలకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు ఎలా జారీ అయ్యాయి? ఓవర్‌లోడింగ్ తనిఖీలు ఎందుకు నిర్వహించడం లేదు? చలాన్లు వేయడం కంటే, ప్రాణాలను కాపాడటం ముఖ్యం కాదా?

ట్రాఫిక్‌లో ఈ లారీలను చూస్తున్నా, వాటిని నిలువరించకుండా, కేసులు నమోదు చేయకుండా ఎందుకు అనుమతిస్తున్నారు? ఏదైనా ఘోరం జరిగితే అప్పుడు చర్యలు తీసుకుంటారా? అధికారులు, గనుల యజమానుల నిర్లక్ష్య వైఖరి కారణంగా సామాన్య ప్రజలు భయంతో రోడ్లపై ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, ఈ ప్రమాదకర రవాణాపై ఉక్కుపాదం మోపాలని స్థానిక ప్రజలు, మేధావులు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

# కోతుల బెడదతో కొత్తగూడెం ప్రజలు ఉక్కిరిబిక్కిరి!

## చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకురాలు ఆకునూరి సుప్రియ విజ్ఞప్తి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 04(న్యూస్-9)**

కొత్తగూడెం వ్యాప్తంగా కోతుల బెడద తీవ్రంగా పెరిగి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. అధిక సంఖ్యలో కోతులు వీధుల్లో సంచరిస్తూ, ఇళ్ల తలుపులు తెరిచి ఉన్నచోట్ల లోనికి ప్రవేశించి నిత్యావసర సరుకులు, పప్పులు, కూరగాయలు దోచుకెళ్లడంతో పాటు మనుషులపై దాడి చేసి గాయపరుస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో కోతుల సమస్యను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత ని కాంగ్రెస్ నాయకురాలు ఆకునూరి సుప్రియ మంగళవారం వినతిపత్రం అందజేశారు.

# నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన, వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్, 100పడకల అస్పత్రి నిర్మాణపనులు ఏడాదిలో పూర్తి



**స్టేషన్ ఘనపూర్, నవంబర్ 4, (న్యూస్-9):**

నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన చేయడమే కాకుండా, ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో నిర్మిస్తున్న డివిజనల్ ఇంటిగ్రేటెడ్ కార్యాలయం, 100 పడకల ఆసుపత్రిని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 2026వరకు ఇంటిగ్రెటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, 100పడకల అస్పత్రి నిర్మాణాలను పూర్తి చేసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు అంకితం ఇస్తానని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రెటెడ్ డివిజనల్ ఆఫిస్ కాంప్లెక్స్, 100పడకల అస్పత్రి నిర్మాణ పనులను అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నియోజకవర్గ ప్రజలకు మెరుగైన పరిపాలన, వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. నవంబర్ 2026నాటికీ నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. భవనాలు నిర్మించడమే కాదు అన్ని వసతులతో కూడిన సౌకర్యలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 100పడకల అస్పత్రికి అవసరమైన వైద్య పరికరాలు, మెడికల్, నాన్ మెడికల్ సిబ్బంది, ఇతర అవసరలకు సంబందించిన జాబితా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అస్పత్రి నిర్మాణం పూర్తి అయ్యే నాటికీ అన్ని వసతులు, సౌకర్యాలు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అధికారులు, కాంట్రాక్టర్లు ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రేమతో అడిగిన వెంటనే కాదనకుండా నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గానికి 1400కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు అయ్యాయని అందులో వివిధ పనులు ప్రారంభమై పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని.... ఇప్పుడు ఉన్న ఆస్తులు ఎన్నో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ ముందుగా తన చెల్లి కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఇంట్లో కుటుంబ సభ్యులనే ఒప్పించలేని స్థితిలో కేటీఆర్ ఉన్నాడని అన్నారు. కేటీఆర్ ముందు నీ ఇంటి వ్యవహారం చక్కదిద్దుకోని ఆతర్వాత ఇతరులను విమర్శించాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డివో, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ విద్యార్థి మోర్చ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని

## ప్రైవేట్ డిగ్రీ,పీజీ,ఇంజనీరింగ్ వృత్తి కోర్సుల విద్యా సంస్థలు బంద్ కి భారతీయ విద్యార్థి మోర్చ పూర్తి మద్దతు ప్రకటిస్తుంది..

## విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి.

**కామారెడ్డి బ్యూరో నవంబర్ 04 (న్యూస్ 9)**

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి మోర్చ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యా శాఖ మంత్రిని నియమించాలి.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించవలసిన స్కాలర్షిప్ రీయింబర్స్మెంట్ సంవత్సరల తరబడి విడుదల చేయకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు కళాశాలల నుంచి ఫీజులు చెల్లించమని ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. ఫలితంగా చాలా మంది తమ విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు పడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం దీపావళి వరకు 1200 కోట్లు విడుదల చేస్తామని చెప్పి ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు.విద్యార్థుల పట్ల ప్రేమ ఉంటే ఏలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని అన్నారు. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజు రియంబర్స్మెంట్ పైననే ఆధారపడి నడుపుతున్నారు.ఆ కళాశాలలో జీతాలు ఇవ్వలేక ఇటు విద్యార్థులకు న్యాయం చేయలేక విద్యా సంస్థలు మూసుకునే పరిస్థితి ఏర్పడింది అన్నారు. ప్రైవేట్ కళాశాలల నిర్వహిస్తున్న బంద్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నము.అదే విధంగా, విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే భారత విద్యార్థి మోర్చ విద్యార్థి సంఘాల,విద్యార్థులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్బాస్ ఖాన్,ఇంచార్జ్ పెరుమాండ్ల బుల్లెట్, కార్యదర్శి శ్యామ్,నాయకులు కార్తిక్,శివ,ప్రశాంత్విద్యార్థులు పాల్గొన్నారు.



# కొయ్యగుట్ట తండా వద్ద కారు,ఎక్సెల్ ద్విచక్ర వాహనం ఢీ ఒకరు మృతి



**కామారెడ్డి బ్యూరో నవంబర్ 04 (న్యూస్ 9)**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం,కొయ్యగుట్ట తండా వద్ద కారు,ఎక్సెల్ ద్విచక్ర వాహనం ఢీ కొనడం తో కేతావత్ వసురం అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.అతని భార్య బూరీ బాయి కి తీవ్ర గాయాలయ్యాయి.ఆమెను ఆస్పత్రి కి తరలించి చికిత్స అందిస్తున్నారు.మృతుడు సంగారెడ్డి జిల్లా నాగాధార మండలం ఘర్ కు చట్టు తండా వాసిగ పోలీసులు గుర్తించారు. నాగధార నుంచి కామారెడ్డి జిల్లా కోనాపూర్ గ్రామం బంధువుల కలవడానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.హెచ్.ఓ. తుల శ్రీధర్ తెలిపారు.

# అంబేడ్కర్ విగ్రహా పున:ప్రతిష్టపై సమీక్ష



**కామారెడ్డి బ్యూరో నవంబర్ 04 (న్యూస్ 9)**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో నస్రుల్లాబాద్ మండలంలోని అంకోల్ క్యాంప్ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహా పున:ప్రతిష్టపై సమీక్ష నిర్వహించారు.నేషనల్ హైవే-765డీ రోడ్డు విస్తరణ పనులలో భాగంగా తొలగించాల్సిన అంబేడ్కర్ విగ్రహం పున:ప్రతిష్ట అంశంపై మంగళవారం అదనపు కలెక్టర్ విక్టర్ బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి డీఎస్పీ విఠల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.రోడ్డు విస్తరణ కారణంగా విగ్రహం తొలగించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు.అనంతరం గ్రామ ప్రజల అభిప్రాయాలను సేకరించారు.గ్రామంలో విగ్రహం పున:ప్రతిష్టకు అనువైన ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించిన్నట్లు తెలిపారు.విగ్రహ పున:ప్రతిష్ట పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో నస్రులాబాద్ తహశీల్దార్ సువర్ణ, మాజీ సర్పంచ్ రాము,అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు రాజు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఫస్ట్ ఎయిడ్ క్లినిక్లలో కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని వైద్యుడు ఉమాకాంత్

**కామారెడ్డి బ్యూరో నవంబర్ 04 (న్యూస్ 9)**



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పెద్దకొడప్గల్ మండలంలోని ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో పీఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే నిర్వహించాలని పీహెచ్సీ వైద్యుడు ఉమాకాంత్ అన్నారు.మండలంలోని పలు ఫస్ట్ ఎయిడ్ క్లినిక్లను బుధవారం తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. పీఎంపీలు ఫస్ట్ఎయిడ్ కాకుండా గ్లూకోజ్లు పెట్టడం,వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం సరైంది కాదన్నారు.ఇరుకు గదుల్లో రోగులకు వైద్యం అందిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మండల కేంద్రంలోని ఓ ల్యాబ్కు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేదని.. కానీ పీఎంపీల ప్రోత్సాహంతో వ్యాధి నిర్ధారణ చేస్తుండడం సరైంది కాదని ఆయన అన్నారు.తనిఖీ వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు.

# బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలి

**నిజామాబాద్ బ్యూరో నవంబర్ 04 (న్యూస్ 9)**

నిజామాబాద్ కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాల వారీగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జిల్లా కలెక్టరేట్లో మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ సన్నాహక ప్రక్రియలో భాగంగా 2002 ఓటర్ జాబితాలో ప్రస్తుత ఓటర్ జాబితాను మ్యాపింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియకు తోడ్పాటు అందిస్తూ ఓటరు జాబితా పక్కగా రూపొందేల సహకరించాలని కోరారు. జిల్లా పరిధిలోని ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లకు నియోజకవర్గస్థాయిలో పోలింగ్ బూత్ ఏజెంట్లను నియమిస్తూ.. బూత్ లెవెల్ ఏజెంట్లను కూడా ఈ నెల 11లోపు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ అవసరం ఉన్న చోట పోలింగ్ కేంద్రాలను విభజించడం, కొత్త వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని



తెలిపారు. అలాంటి స్టేషన్లను గుర్తిస్తే వాటి వివరాలను తమ దృష్టికి తేవాలని ఆయన సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, విజయేందర్ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి




**నిజామాబాద్ బ్యూరో నవంబర్ 04 (న్యూస్ 9)**

నిజామాబాద్ జిల్లా పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని డీఎస్ఎఫ్ఐ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ జీవన్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం డీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నగరంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాథోడ్ జీవన్ నాయక్, జిల్లా కన్వీనర్ సాయి కృష్ణ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రూ. 9వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# నా భూమిని చూపించండి

## ఫిర్యాదు చేసి పది నెలలు గడుస్తున్న.. పట్టింపు లేని సబ్ కలెక్టర్

**కామారెడ్డి బ్యూరో నవంబర్ 04 (న్యూస్ 9)**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో ఎక్కడ ఖాళీ జాగా కనబడ్డ, ఏ నిరుపేద కుటుంబానికి చెందిన భూమి కనిపించిన కొంతమంది తమ రాజకీయ బలం, ఆర్థికబలం, అంగ బలంతో ఆ భూములను మాయం చేస్తున్నారు. ఇప్పటికే పోతగల్, కోటగిరి, రుద్రూర్, అక్బర్ నగర్, బోధన్, బైరాపూర్, సోమేశ్వర్, తాడుకోల్, బోర్లం. బాన్సువాడ మండలాల్లో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములతో పాటు, అసైన్మెంట్ భూములను కొంతమంది పెద్దలు దర్జాగా కబ్జా చేసుకున్నారు. వారికి ఎదురుకునే శక్తి లేక నిరుపేదలు ఆ భూములను వదులుకున్నారు. ఇది ఇలా ఉంటే బాన్సువాడ పట్టణానికి చెందిన ఓట్లం గారి నాగవ్వకు సర్వేనెంబర్ 787/2 నెంబర్లు విక్రమ్ 20 గుంటల భూమి ఉంది. పట్టా పాస్ పుస్తకం కూడా ప్రభుత్వం జారీ జారీ చేసింది. బాన్సువాడ పట్టణంలోని వారంతపు సొంత సమీపంలో ఈ భూమి ఉంది. ఈ భూమిపై కొందరు పెద్దలు కన్నేసి దర్జాగా కబ్జా చేసుకున్నారు. తనకు చెందిన ఎకరం 20 గుంటల భూమిని కొందరు కబ్జా చేసుకున్నారని, కబ్జా దారుల నుంచి తన భూమి తనకు ఇప్పించాలంటూ జనవరి 28న బాన్స్వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కి నాగప్ప లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. వారం రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సబ్ కలెక్టర్ కిరణ్మయి 10 నెలలు గడుస్తున్న నాగవ్వ అనే వృద్ధురాలు ఇచ్చిన ఫిర్యాదుకు సబ్ కలెక్టర్ నుంచి ఎలాంటి స్పందన కనిపించకపోవడంతో, ఆ వృద్ధురాలికి దిక్కుతోచని పరిస్థితి నెల కొంది, ఒక డిజైన్స్ స్థాయి అధికారిని తమ సమస్యను పరిష్కరించకుంటే, ఎవరు పరిష్కరించి తనకు న్యాయం చేస్తారని? ఆ వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాన్సువాడ డివిజన్ సబ్ కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్న కిరణ్మయికి ఇప్పటివరకు పలు సమస్యలపై పలువురు లిఖిత



పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ నెలలు గడుస్తున్నా వాటిపై ఎ లాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల సబ్ కలెక్టర్ పని తీరుపై బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎల్లమ్మ కుంట చెరువు ఆక్రమణకు గురవుతుందని ఏకంగా సబ్ కలెక్టర్ సర్వే లో తేలినప్పటికీ ఇప్పటివరకు ఆక్రమణలు తొలగించలేకపోయారు. సబ్ కలెక్టర్ పై కొంతమంది అధి కార పార్టీ నాయకుల ఒత్తిడీలు ఉండటం వల్ల, ఆమె బాధితులకు ఎలాంటి సహాయం అందించలేక పోతుంది. నాగవ్వ అనే వృద్ధురాలు 10 నెలల క్రితం తన భూమిని కబ్జా చేశారు ఆ భూమిని తనకు ఇప్పించాలంటూ మొరపెట్టుకున్నప్పటికీ ఇప్పటివరకు సబ్ కలెక్టర్ స్పందించకపోవడం పట్ల, ఆ వృద్ధురాలు ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమవుతోంది. లక్షలు విలువచేసే ఆ భూమిని కొంతమంది పెద్దలు కబ్జా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందువల్లసబ్కలెక్టర్ ఆవృద్ధురాలి ఫిర్యాదు పై స్పందిం చడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ఆ వృద్ధురాలు భూమిని ఆమెకు దక్కే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# హరీష్ రావు తండ్రికి అర్పించిన మాజీ కమిటీ చైర్మన్



**కామారెడ్డి బ్యూరో నవంబర్ 04 (న్యూస్ 9)**

బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు చిత్రపటానికి హైదరాబాద్ లోని వారి నివాసంలో పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సత్యనారాయణ రావు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ, సీనియర్ నాయకులు పఠాన్ అంజాద్ ఖాన్ కూడా పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సలహాదారుడు నీ మర్యాదపూర్వంగా కలిసిన పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి



**నిజామాబాద్ బ్యూరో నవంబర్ 04 (న్యూస్ 9)**

బోధన్ ఎమ్మెల్యే పెద్దలు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సలహాదారుడు (కేబినెట్ హెూదా), అన్నిరకాల సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుపై సమీక్షించే అధికారం మరియు కేబినెట్ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితుడిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్భంగా హైదరాబాద్ లో వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్ కలిసి శుభాకాంక్షలు తెలిపిన పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి.

# లయన్ అంబటి కిషన్ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లయన్స్ జిల్లా ఉప గవర్నర్

**స్టేషన్ ఘనపూర్, నవంబర్ 4, (న్యూస్-9):**

లయన్స్ క్లబ్ ఆఫ్ స్టేషన్ ఘనపూర్ పూర్వ అధ్యక్షుడు లయన్ కిషన్ రాజుకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ జిల్లా ఉప గవర్నర్ లయన్ పుట్ట హరికిషన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లయన్ కిషన్ రాజు జన్మదినం పురస్కరించుకొని మంగళవారం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్టేషన్ ఘనపూర్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా ఉప గవర్నర్ పుట్ట హరికిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హరికిషన్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ అధ్యక్షుడు లయన్ కిషన్ రాజ్ ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట జోన్ చైర్మెన్ డాక్టర్ కరుణాకర్ రెడ్డి, లయన్ సభ్యులు ఆమంచ మధుసూదన్, క్లబ్ కార్యదర్శి దుస్సా నరేష్, కోశాధికారి కోతి అశోక్



తదితరులు పాల్గొన్నారు.